ప్రజాశక్తి
బుధవారం 30 ఏప్రిల్ 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ప్రధాని పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

● ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్



సమావేశంలో మంత్రి సత్యకుమార్‌కు ప్రధాని పర్యటన ఏర్పాట్ల గురించి వివరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రధాని పర్యటనకు పటిష్ఠ ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2న రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలని న్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో తాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏర్పాట్ల సమన్వయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించామని చెప్పారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో ప్రధాని

(మిగతా 2లో)

డిఎస్‌సి అభ్యర్థులకు మెగా సమస్యలు

- ● వివాహిత ధృవీకరణ పత్రాలకు పేచి
- ● తల్లిదండ్రుల పేర్లతోనే తీసుకోవాలన్న నిబంధన
- ● అర్హత మార్కులతో పలువురు అభ్యర్థులు డీలా



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ వచ్చినా దరఖాస్తుదారులకు ప్రభుత్వం పలు ఆంక్షలు పెట్టడంపై నిరుద్యోగ అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1143 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాదాపు 60 వేల మంది వరకు దరఖాస్తు చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల ఈ సంఖ్య భారీగా తగ్గవచ్చునని తెలుస్తోంది. జూన్ 6 నుంచి జులై 6వ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నారు. మహిళా అభ్యర్థులలో వివాహితలకు అన్ని ధృవీకరణ పత్రాలు తల్లిదండ్రులకు సంబంధించినవే ఉండాలన్న నిబంధనలతో మళ్లీ కొత్త ధృవీకరణ పత్రాల కోసం వారంతా సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, వారు చదువుకున్న విద్యా సంస్థల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. భర్త పేరుతో నమోదు అయిన ధృవీకరణ పత్రాల స్థానంలో తల్లిదండ్రుల వద్ద ఉన్నప్పుడు తీసుకున్న కుల, ఆదాయ, ఈడబ్ల్యూఎస్ వంటి ధృవీకరణ పత్రాలు అవసరం చెప్పడంతో వివాహిత అభ్యర్థులకు మరిన్ని కష్టాలు పెరిగాయి. అలాగే స్కూలు అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ అర్హత ఉన్నా కనీస మార్కులు వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగ అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కనీస మార్కులు 45 శాతం ఉండాలనే నిబంధనలతో పలువురు విద్యార్థులు దరఖాస్తు చేసే అర్హతను కోల్పోతున్నారు. గత ఏడాది నిర్వహించిన టెట్‌లో వీరికి 40శాతం మార్కులతో పరీక్షలు రాసి అర్హత రాసిన వారికి నిరాశ మిగిల్చారు. బిఈడిలో ప్రవేశం కోసం వీరికి 40 శాతం మార్కులనే అర్హత ప్రమాణికంగా తీసుకుంటున్నారు. అలాగే ఓసి కేటగిరికి 50 శాతం మార్కుల ప్రాతిపదికన దరఖాస్తులు చేయాల్సి రావడంతో పలువురు నిరుత్సాహానికి గురయ్యారు. స్కూలు అసిస్టెంట్ ఆంగ్లం, తెలుగు ఇతర భాషా సబ్జెక్టుల వారికి డిగ్రీ లేదా పిజి విద్యార్హతగా నిర్ణయించారు. ఆయా అర్హతలకు సంబంధించి జనరల్ కేటగిరిలో 50 శాతం, ఎస్.సి. ఎస్‌టి,బిసి, వికలాంగులకు 45 శాతం నిబంధన ఈ ఏడాది కొత్తగా తీసుకువచ్చారని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. అభ్యర్థుల వారి విద్యార్హతల ప్రకారం దరఖాస్తు పూర్తి చేయడానికి డిగ్రీలో 50 శాతం, పిజిలో 45 శాతం తప్పని సరిగాఉంటేనే సాఫ్టువేర్ తీసుకుంటుందని పలువురు అభ్యర్థులు తెలిపారు. డిగ్రీతొ పాటు పిజి చేసిన వారికి తప్పని సరిగా 45 శాతం ఉండాలని చెప్పడంతో పలువురు అభ్యర్థులు దరఖాస్తు చేయలేకపోతున్నారు. మరో వైపు డిఎస్‌సి పరీక్షల సమయంలోనే ఎపిపిఎస్‌సి పరీక్షలు కూడా జరుగుతుండటంతో పలువురు అభ్యర్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అందువల్ల డిఎస్‌సి పరీక్షలు నెల పాటు వాయిదా వేయాలన్న డిమాండ్ కూడా వస్తోంది.
దరఖాస్తుదారుల సంఖ్యను కుదించడానికి ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధించినట్టు నిరుద్యోగులు వాపోతున్నారు.

2న క్షిపణి పరీక్షా కేంద్రానికి ప్రధాని ప్రారంభోత్సవం

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి -నాగాయలంక :
కృష్ణాజిల్లా నాగాయలంక మండలంలోని గుల్లలమోద గ్రామం ఊరవతల కరకట్ట కింద 321 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన క్షిపణి పరీక్షా కేంద్రాన్ని మే 2న ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర రాజధాని అమరావతి నుండి వర్చ్యువల్ పద్ధతిలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు.
మంగళవారం గుల్లలమోదలో డీఆర్‌డీఓ నిర్మించిన క్షిపణి పరీక్షా కేంద్రం పరిపాలనా భవనాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఆర్డీఓ కె.స్వాతి తో కలిసి సందర్శించారు. ప్రాజెక్టు డైరెక్టర్ కల్నల్ సమీర్ శర్మ తో పరీక్షా కేంద్రంలోని పూర్తి వివరాలు, ప్రారంభం గురించి చర్చించారు.
ప్రారంభ ప్రదేశాన్ని అధికారులతో వెళ్లి చూశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మే 2న దీనికి ప్రధాని ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ ప్రారంభం రోజున బందో బస్తును గురించి అధికారులతో సమీక్షించానన్నారు.
గ్రామస్థులను స్థానిక ప్రజాప్రతినిధులు అనుమతించేందుకు కింది స్థాయి అధికారులతో చర్చించి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, కల్నల్ పరిపాలనా భవనం పైకెక్కి కేంద్ర పరిధిని చూసి చర్చించారు. ఈకార్యక్రమంలో డీఆర్డీఓ అధికారిణి సంజన, అవనిగడ్డ డీఎస్పీ టి.విద్యశ్రీ, చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు, తహసీల్దార్ ఎం.హరనాథ్, అటవీశాఖ రేంజ్ అధికారి టి.శ్రీ సాయి, అప్పల నరసమ్మ, వైద్య, ఉద్యానశాఖ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎస్ఐ కె.రాజేష్ ,సిబ్బంది పర్యవేక్షించారు.



గుల్లలమోద గ్రామంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు తదితరులు

బందరు వైభవాన్ని చాటి చెప్పేలా

మంగినపూడి బీచ్ ఉత్సవాలు

మంత్రి కొల్లు రవీంద్ర



మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ఘనమైన బందరు చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఎంతో గొప్పగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఆయన మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. మేలో నిర్వహించనున్న బీచ్ ఉత్సవాల నేపథ్యంలో రేఖా చిత్రపటం పరిశీలించి అక్కడ చేపట్టవలసిన పనులు, ఏర్పాట్ల గురించి మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మంగన పూడి బీచ్‌ను అన్ని విధాలా అభివద్ధి పరిచి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎపికి 980 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఉందని, మంగినపూడి బీచ్ పర్యాటకంగా అభివద్ధి చెందేందుకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా హైదరాబాదుకు మంగినపూడి బీచ్ చాలా దగ్గరలో ఉందన్నారు. బీచ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు బీచ్‌లో 150 ఎకరాలను గుర్తించామని, ఇంకా మరో 200 నుంచి 300 ఎకరాలు కూడా గుర్తించే పనులు జరుగుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ నిధులతో రిసార్టు, హోటళ్ల కోసం స్థలాలు కూడా కేటాయిస్తామన్నారు. తద్వారా రూ.1000 కోట్ల నుండి రూ.1500 కోట్ల వరకు పెట్టుబడులు రానున్నాయన్నారు. తమ ప్రభుత్వం 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించిందని, సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు ప్రదర్శనశాలలు అట్టహాసంగా ఏర్పాటు చేశామని చెప్పారు. బీచ్‌కు పూర్వవైభవం తీసుకొచ్చి ఈసారి కూడా ఉత్సవాలను అందరినీ ఆకట్టుకునే విధంగా మరింత ఘనంగా నిర్వహించి ప్రజలకు కొత్త అనుభూతిని కల్పిస్తామన్నారు. ఈసారి ఉత్సవాలలో జాతీయ క్రీడలు కయా కింగ్, బీచ్ కబడి పోటీలు నిర్వహించేందుకు అనుమతి వచ్చిందన్నారు. ఈ వేసవికాలంలో మే 15 నుండి 3 రోజుల పాటు విద్యార్థులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ఉత్సవాలను రాష్ట్రఉత్సవాలుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మెప్మా పిడి సాయిబాబు, రహదారులు భవనాల డి ఈ సంగీత, తహసిల్దారు నాగభూషణం ,మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీష్ చంద్రబో స్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ,కాగిత వెంకటేశ్వరరావు ఉన్నారు.

2న ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

వార్త 2లో



ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విజయవాడ రూరల్ : కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మండలంలోని పి.నైనవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదుల ఘాతుకాన్ని దేశవ్యాప్తంగా పార్టీ నిరసించిందన్నారు. మత సామరస్యాన్ని కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఒక్క తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, నాయకులు జి.వి.రంగారెడ్డి, సట్టు శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, ఎస్. బుజ్జి, మాతంగి ప్రసాద్, ఎం. సురేష్, అజయ్, అనిల్ కుమార్, దుర్గారావు, షేక్ షాన్ బాషా పాల్గొన్నారు.

పారిశుధ్య లోపం లేకుండా చూడండి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. రామవరప్పాడు రింగ్, బెంజ్ సర్కిల్, నోవోటల్, కష్ణలంక హైవే, విద్యాధరపురం ప్రాంతాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సజన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, సానిటరీ సూపర్వైజర్ శివరాం పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : అజిత్ సింగ్ నగర్ సెక్షన్ పరిధిలో బుధవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు అజిత్ సింగ్‌నగర్ సబ్ స్టేషను పరిధి లో గల 11కేవీ కనకదుర్గ నగర్ ఫీడరు పరిధిలో విద్యుత్ లైన్ల వార్షిక తనిఖీ, మరమ్మత్తుల నిమిత్తం పి అండ్ టి కాలనీ, నుకాలమ్మ గుడి, సెయింట్ ఆన్స్ స్కూల్ రోడ్ , స్మైల్ హాస్పిటల్ రోడ్ , ఆంధ్ర పత్రిక కాలనీ, వశిష్ఠ కాలనీ, ఆంధ్ర ప్రభ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీరు పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



తిరువనంతపురం కార్పొరేషన్‌ను సందర్శించిన విఎంసి కార్పొరేటర్లు

ప్రజాశక్తి - విజయవాడ : దక్షిణాది రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రకు బయలుదేరిన విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేటర్ల బందం... కేరళ రాజధాని తిరువనంతపురంల మున్సిపల్ కార్పొరేషన్‌ను మంగళవారం సందర్శించారు. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పీ.కే రాజు, విజయవాడ నగర డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజ రెడ్డి, టూర్ కోఆర్డినేటర్, ఫ్లోర్యా లీడర్ వెంకట సత్యనారాయణ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరువనంతపురం డిప్యూటీ మేయర్ పి.కె రాజు మాట్లాడుతూ తిరువనంతపురం100 డివిజన్లు, 25 జోన్లు కలిగి ఉన్నదని, తిరువనంతపురం రాష్ట్ర రాజధాని కావడంతో వారికి వ్యర్థ పదార్థాల నిర్వహణకు పెద్ద స్థలం లేకపోవడంతో, ఉన్న చిన్న స్థలాలలోనే గత పదార్థాల నిర్వహణ చేస్తున్నారని తెలిపారు. 70 వ్యర్థాల నుండి ఎరువును తయారు చేసే ప్లాంట్లు 70 ప్రాంతాల్లో ఉన్నాయని, నగరంలో 64,430 మూడు లేయర్ల బిన్లను 64,430 కుటుంబాలకు పంపిణీ చేశారని, 87,000 కుటుంబాలు పైప్ కంపోస్ట్ పద్ధతి ద్వారా ఎరువును తయారు చేస్తున్నారని తెలిపారు. అనంతరం కార్పొరేటర్లందరికీ ఫీల్డ్ విసిట్లో వ్యర్థాల నుండి ఎరువును తయారు చేస్తున్న పద్ధతిని చూపారు.

మోడీ పర్యటన బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మే 2న రాజధాని అమరావతికి వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన బందోబస్త్ ఏర్పాట్లపై అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత మంగళవారం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొవడానికి ప్రముఖులు, వివిఐపిలు, విఐపిలు, ప్రజలు నగరం మీదుగా వెళ్లనున్న నేపథ్యంలో ఎన్‌టిఆర్ పోలీసు కమిషనర్ రేట్ పరిధిలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. బందోబస్తుకు తీసుకోవాల్సిన చర్యలపై నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఇన్చార్జి పోలీసు కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఆదేశాల మేరకు అడ్మిన్ డిసిపి సరిత అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎ.బి.టి.ఎస్.ఉదయారాణి, కష్ణ మూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఎడిసిపిలు జి.రామకష్ణ, ఏం.రాజారావు, కె.కోటేశ్వర రావు, ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు.



ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)
పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ కోరారు. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిబిరాలు, తదితరల అంశాల మొబల్యైజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె.చైతన్య పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 2వ తేదీన రాజధాని అమరావతి పునర్మిరాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. మే2న ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమలులోకి వస్తాయి.

భారీ వాహనాలు, లారీల మళ్లింపు

చెన్నై వైపు నుండి విశాఖపట్నంనకు వయా విజయవాడ మీదుగా, ఇబ్రహీంపట్నం, నందిగామ, వైపుకు వెళ్ళు భారీ గూడ్స్ వాహనములు ఒంగోలు జిల్లా త్రోవగుంట వద్ద నుండి చీరాల– బాపట్ల – రేపల్లె – అవనిగడ్డ– పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం మరియు ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళించడం జరుగుతుంది. (అదే విదంగా విశాఖపట్నం నుండి చెన్నై వైపు వాహనములు వెళ్లవలెను) ఇదే మార్గం గుండా.

చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను చిలకలూరి పేట నుండి ఎన్‌హెచ్–16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లింపు

చెన్నై నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుండి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు –గుడివాడ–హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లింపు.

గుంటూరు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలును బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి – వేమూరు– కొల్లూరు – వెల్లటూరు జంక్షన్ %–% పెనుముడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు – గుడివాడ – హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లింపు

గన్నవరం వైపు నుండి హైదరాబాద్‌కు వయా ఆగిరిపల్లి – శోభనాపురం గణపవరం వెళ్లాలి. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా

విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు: హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు – మైలవరం జి. కొండూరు – ఇబ్రహీంపట్నం వైపు భారీ గూడ్స్ వాహనాలు వెళ్ళవలెను. (అలాగే హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు ఇదే మార్గం గుండా వెళ్లాలి)

మల్టీ–యాక్సిల్ గూడ్స్ వాహనాలకు ప్రత్యేక సూచనలు :

చెన్నై నుండి విశాఖపట్నం: ఈ వాహనాలు చిలకలూరిపేట, ఒంగోలు మరియు నెల్లూరు వద్ద జాతీయ రహదారి దగ్గర మళ్లింపు లేకుండా నిలిపివేస్తారు.

విశాఖపట్నం నుండి చెన్నై: ఈ వాహనాలు హనుమాన్ జంక్షన్ మరియు పొట్టిపాడు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి దగ్గర ఆపివేస్తారు. ఆగిన అన్ని మల్టీ–యాక్సిల్ వాహనాలు మే 2వ తేదీ రాత్రి 9 గంటల తర్వాత ముందుకు సాగడానికి అనుమతిస్తారు. ఈ సమయంలో ట్రాఫిక్ సజావుగా సాగేలా చూసేందుకు ప్రయాణీకులు సహకరించాలని డిజిపి కార్యాలయం కోరింది.

దాళ్వా ధాన్యం కొనేవారేరీ..?



ప్రజాశక్తి-గన్నవరం: దాళ్వా వేసిన రైతులు పంట కొనేవారు లేక వేదన చెందుతున్నారు. దళారుల దెబ్బకు కుదేలవుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయమని ప్రభుత్వం ప్రకటించినా అమలుకు నోచుకోలేదని రైతులు అంటున్నారు. రైతులు యంత్రాలతో పైరు కోసి రెండు వారాలకు పైగా అవుతుంది. ధాన్యం ఆరబెట్టినా కొనుగోలు చేయడంలో అధికారులు పట్టించుకోవటం లేదని, మిల్లర్లతో సిండికేట్ అయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం 75కేజీల ధాన్యం బస్తా రూ.1750 ప్రకటించింది. అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటంతో దళారులు రూ.1250 నుంచి రూ.1450 వరకు కొంటున్నారు. రూ.300 నుంచి రూ.500 వరకు రైతులు నష్టపోతున్నారు. మం డలంలో సూరంపల్లి, ముస్తాబాద, కేసరపల్లి తదితర ప్రాంతాల్లో 500 ఎకరాల్లో దాళ్వా సాగు చేశారు. పంట చేతికొచ్చి కల్లాల్లో ఉంది. కొనుగోలు కేం ద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయమని రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కనీసం సంచులు ఇస్తే ఎత్తి పక్కన నెట్టు పెట్టుకుం టామని చెప్పిన ఇవ్వటం లేదని చెబుతున్నారు. వాతావరణంలో మార్పులు వస్తుండటంతో భయాందోళన చెందుతున్నామని, అకాల వర్షం వస్తే పంట అంతా వర్షార్పణం అవుతుందని అంటున్నారు. సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. మిల్లర్లు ముందుకు రావటం లేదని అధికారులు చెబుత ఉన్నారు. కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు ప్రారంభించాల్సి ఉంది. ధాన్యం కొనుగోలు చేస్తామని కాగితాలు ఇచ్చి ఇవ్వాళ, రేపు అంటూ కాలయాపన చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయమని చెప్పిన అధికారులు చర్యలు తీసుకోక పోవటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటంతో దళారులను ఆశ్రయించటం తప్పటం లేదని, ఎన్ని రోజులు పంటను కల్లాల్లో పెట్టి కావల కాస్తామని అంటున్నారు. ఎకరానికి రూ.35వేలు ఖర్చు అయ్యిందని దళారులకు ధాన్యం వేయటంతో సుమారు మరో రూ.10వేలు నష్టపోతామని చెబుతున్నారు.

రైతులను ఆదుకోవాలి

ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు నల్లూరి ధర్మారావు కోరారు. దళ్వాధాన్యం గ్రామాల్లో రోడ్లపై ఉందని, దానిని కొనుగోలు చేస్తేనే ఉపయోగం ఉంటుందన్నారు. కమిషన్ వ్యాపారులు తక్కువగా అడిగి రైతులను దోచుకోనే పరిస్థితి ఉందన్నారు.



భూమిక కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పి ధీరజ్

భార్య, మరదలిపై దాడి

ప్రజాశక్తి-గుడివాడ : అనుమానం పెనుభూతమై, భార్యను కిరాతకంగా హత్య చేసేందుకు యత్నించిన దారుణ ఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది, స్థానిక ఇందిరానగర్ కాలనీలో నివాసముంటున్న మట్టా అశోక్, భూమిక దంపతులకు ఐదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న అశోక్ చెడు అలవాట్లలకు బానిసై తరచు భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇటీవల జరిగిన గొడవతో పిల్లలను తీసుకొని భార్య భూమిక స్థానికంగా పక్కవీధిలోనే ఉంటున్న తల్లి రాణి ఇంటికి వెళ్ళింది. ఈ క్రమంలో మంగళవారం తన బట్టలు తీసుకునేందుకు చెల్లి అనుష్కతో కలిసి ఇంటికి వెళ్ళిన భూమికపై భర్త అశోక్ కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి, ముఖంపై, పొట్టలో పొడిచేశాడు. అడ్డుకుబోయిన భార్య చెల్లి అనుష్కపై కూడా దాడి చేయడంతో చేతికి తీవ్ర గాయాలపాలైంది. గాయపడిన ఇరువురిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భూమిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఆమెను విజయవాడ తరలించారు. దురలవాట్లకు బానిసై తరచూ కుమార్తె భూమికను అల్లుడు కొడుతూ ఉంటాడని తల్లి రాణి కన్నీటి పర్యంతమైంది. కేసు నమోదు చేసిన గుడివాడ టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. భూమిక ఆరోగ్య పరిస్థితిపై డిఎస్పి ధీరజ్ వినీల్ ఆరా తీశారు. ఇందిరా నగర్ కాలనీలోని ఘటన స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు.

చెరువులు, అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం నార్త్ మండల పరిధిలో అక్రమ చెరువు తవ్వకాలు, అక్రమ మట్టి తోలకాలు సాగిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటాని మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ నాగభూషణం హెచ్చరించారు. తహసీల్దార్ ఆదేశానుసారం సౌత్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి శేఖర్ మచిలీపట్నం మండలంలోని పెదపట్నం, కర్రగ్రహారం, పోతేపల్లి, సిరివెళ్లపాలెం గ్రామాలలో ఎస్కార్ టీంలను ఏర్పాటు చేసారు.ఉదయం ,మధ్యాహ్నం ,రాత్రి సమయాల్లో వీఆర్వోలను మరియు పోలీసులను నియమించడం జరిగినదని,ఎటువంటి అక్రమ తవ్వకాలు చేయకుండా ఉండాలని నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇలాంటివి జరిగితే స్థానికులు తమకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఆర్ఐ టి శేఖర్ మట్టి మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ఎక్కడ ఎలాంటి మట్టి త్రవ్వకాలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టి ఎక్కడ కూడా గుప్పెడు మట్టి త్రవ్వకుండా అడ్డుకుంటున్నారు. ఇప్పటివరకు ఎక్కడికక్కడే రాజకీయ



మట్టి తవ్వకాలను అడ్డుకుంటున్న అధికారులు

పలుకుబడితో మట్టి మాఫియా త్రవ్వకాలను చేపట్టి పెద్ద ఎత్తున మట్టిని బయటికి తరలిస్తున్నారు.మచిలీపట్నం మండల పరిధిలోని పెదపట్నం, కర్రగ్రహారం, పోతేపల్లి, సిరివెళ్లపాలెం, తదితర ప్రాంతాలలో మట్టి తవ్వకాలు జరుగుతుండగా వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ నిలుపుదల చేయించారు. మరలా ఎవరైనా మట్టి తవ్వకాలు చేపడితే వారిపై చర్య ఉంటుందని హెచ్చరించారు.



కొనకళ్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-గుడివాడ: టైఫాయిడ్ జ్వరం, రక్తహీనతతో బాధపడుతున్న స్థానిక ముబారక్ సెంటర్‌కు చెందిన మహమ్మద్ షాదీయాకు స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రక్తం అవసరమవ్వగా కొనకళ్ల సీతయ్యను సంప్రదించారు. ట్రస్ట్ సభ్యులు ఆసిలేటి ప్రసాద్ రక్తదానం చేశారు. రక్తదాత ప్రసాద్‌ను ట్రస్ట్ ఛైర్మన్ కొనకళ్ల సీతయ్య తదితరులు పలు స్వచ్ఛంద సంస్థల నేతలు అభినందించారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడివాడ: ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.బి.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్/కన్వీనర్ ఎల్. గౌరీ మణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి పాసైన యువతీ యువకులు అర్హులన్నారు. ఐటిఐ.ఏపి.జిఓ.ఇన్ ఆన్లైన్ ద్వారా మే 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో తమ దగ్గరలో ఉన్న గవర్నమెంట్ ఐ.టి.ఐ నందు మే 26వ తేదీలోపు వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08674-295953, 8297574757 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ గౌరీమణి కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-గుడివాడ : లింగవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం ఈ నెల 30వ తేదీ బుధవారం ఉదయం 7 నుండి 9 గంటలవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నాగవరప్పాడు, నందివాడ మండలం జనార్ధనపురం, పుట్టగుంట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



టోపీలు వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విధి నిర్వహణలో ఎండల నుంచి ఉపశమనం కోసం జిల్లా సర్వజన ఆసుపత్రి ఉప పర్యవేక్షణ అధికారి డాక్టర్ భానుమూర్తి మంగళవారం టోపీలు పంపిణీ చేశారు. మచిలీపట్నం నగరంలో మండిపోతున్న ఎండలలో కష్టపడుతున్న కొరియర్ సిబ్బందికి , చిలకలపూడి పోస్ట్ మాన్ లకు, ముఖ్య తపాలా కేంద్రంలోని పోస్ట్‌మాన్‌లకు వంద టోపీలు అందజేశారు. భానుమూర్తి సహృదయంతో చేసిన ఈ కార్యక్రమం పట్ల పలువురు ప్రశంసలు తెలువుతున్నారు.

కెయులో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: క్యూ ఐ ఎస్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఒంగోలు) నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఆరుగురు విద్యార్థుల ఎంపిక అయ్యారు.మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, గణిత శాస్త్ర విభాగ విద్యార్థులు హాజరు కాగా ఆరుగురు ఎంపిక అయ్యారు. తొలుత ప్రాంగణ ఎంపికల కార్యక్రమాన్ని రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ ఎంపికల కోసం పేరుగాంచిన సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్ పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి గ్రామంలో లక్ష్మీపురం సెంటర్ వద్ద మాజీ ఎంఎల్ఏ కాగిత వెంకట్రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఎల్ఏ కాగిత కృష్ణప్రసాద్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. నాగేశ్వరావుపేట రోడ్డులో హీరో షోరూం దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, డిసీ ఛైర్మన్ బుర్ర కాశి, రాజా, కాగిత కుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు కొనుగోలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఉల్లిగడ్డ పంచాయతీ పరిధిలోని గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కార్యదర్శి బి అనిత ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు తయారైన వర్మీ కంపోస్టును ఎంపిటీసీ సభ్యులు పులిగడ్డ బిచ్చేశ్వరరావు మొట్టమొదటిసారి కొనుగోలు చేశారు. వారికి సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కార్యదర్శి వర్మీ కంపోస్ట్ అందజేశారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-గన్నవరం: వేసవి ఎండల్లో వద్దులు, పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని ముస్తాబాద్ వైద్యులు డాక్టర్ సజన అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో ఆశ వర్కర్లకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఎండల వల్ల కలిగే ఇబ్బందులను అందరికీ అర్థమయ్యేలా చెప్పాలన్నారు. అవసరమైతేనే వద్దులు ఇంటి నుంచి బయటకు వెళ్లాలని, వెంట మంచినీటి బాటిల్ ఉంచుకోవాలని చెప్పారు. ఎండ దెబ్బ తగిలితే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఆశా వర్కర్లు ప్రజలను చైతన్య పరచడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : తారకరామా వాకర్స్ క్లబ్, తెలుగు మహిళ వాకర్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస మహల్ సెంటర్లో శ్రీమద్ పోతులూరి వీరబ్రహ్మం 54వ ఆరాధనోత్సవాల సందర్భంగా చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాకర్స్ జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధర రావు మాట్లాడుతూ దాహార్తులకు మజ్జిగ చలివేంద్రం దప్పిక తీర్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య, అధ్యక్షురాలు యార్లగడ్డ సంధ్యారాణి, కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నెహ్రూ చౌక్‌లో శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం, గుడివాడ వారి ఆధ్వర్యంలో దాతల వితరణతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్వర్గీయ స్వరూపానేని పాండురంగారావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మిత్రులతో నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి కోటి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రాణేశ్వరరావు, వికృతి సత్యం, పాత రాజు, శ్రీకాంత్, రాఘవులు తదితర సభ్యులు పాల్గొన్నారు.



శ్రీసాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవాసంఘం మజ్జిగ పంపిణీ



గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సత్యబాబు, తదితరులు

కూలిన వస్త్రలత ప్రహరీ నిర్మించాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : షాప్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కమిటీ వస్త్రలతలో సమస్యలపరిశీలనలో భాగంగా మంగళవారం పర్యటించారు. నగర నడిబొడ్డులో ఉన్న కాలేశ్వరరావు మార్కెట్ ఎదురుగా వస్త్రలత కాంప్లెక్స్ ప్రహరీ కూలి ఆరు నెలలవుతున్నా నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం అన్యాయం అన్నారు. కోట్ల వ్యాపారాల లావాదేవీలు నిర్వహించబడే వస్త్రలత రక్షణ ప్రహరీ కూలింది. పునర్నిర్మాణం చేయకుండా దొంగలకు దారి ఏర్పాటు చేసినట్లు అయిందని తెలిపారు. పన్నుల వసూలు పై చూపిస్తున్న శ్రద్ధ ఈ కాంప్లెక్స్ అభివద్ధిపై చూపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని సత్యబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర కోశాధికారి, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బాబుఖాన్. యూనియన్ నగర ఉపాధ్యక్షురాలు దుర్గ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలలో మే 25న 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 3 నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు లాటరీ విధానం ద్వారా విద్యార్థులకు ప్రవేశాల ఎంపిక కలదని జిల్లా గిరిజన సంక్షేమ కార్యదర్శి కార్యాలయం తెలిపారు. కొండపల్లి (బాలికల)లో 3వ తరగతి 40, 4వ తరగతి 40, 5వ తరగతి 18, 6వ తరగతి 3, 9వ తరగతి 1 మొత్తం102 ఖాళీలు, జగ్గయ్యపేట (బాలురు) లో 3వ తరగతి 40, 4వ తరగతి 40, 5వ తరగతి 40 , 6వ తరగతి 20, 7వ తరగతి 10, 8వ తరగతి 15, 9వ తరగతి 5 మొత్తం 17 ఖాళీలు, మైలవరం (బాలికల)లో 3వ తరగతి 40, 4వ తరగతి 33, 5వ తరగతి 19 మొత్తం 92 ఖాళీలు, నందిగామ (బాలికల) 6వ తరగతి 40, 8వ తరగతి 3 మొత్తం 43 ఖాళీలు, విస్సన్నపేట(బాలురు)లో 5వ తరగతి 40, 6వ తరగతి 30, 7వ తరగతి 20, 8వ తరగతి 12, 9వ తరగతి 12 మొత్తం114 ఖాళీలున్నాయని విద్యార్థులు ప్రవేశాలకు సంబంధించి 1/5/2025 నుండి 20/5/2025 వరకు చేసుకోవచ్చని కన్వీనర్ ప్రిన్సిపాల్ జి.ప్రసూన తెలిపారు. వివరాలకు కన్వీనర్ ప్రిన్సిపాల్ జి ప్రసూన 9493156696, కళాశాల కార్యాలయ సిబ్బంది 9701504122 నెంబర్లను సంప్రదించగలరు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తిరువూరు 1 ఎంఇఒ శ్యాంసుందరరావు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సదుపాయాలను వివరిస్తూ మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం రూపొందించిన కరపత్రాలను ఎంఈఓ మంగళవారం ఆవిష్కరిం చారు. గానుగపాడు జడ్పీ హైస్కూల్లో 2025 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 84 శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారని, అన్ని సబ్జెక్టులలో ఉత్తమ బోధన అందించడానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, పచ్చని చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రతి సంవత్సరం అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూలు యూనిఫామ్, షూస్ ఉచితంగా అందిం చడంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు కరపత్రంలో పేర్కొన్నారు. ఉత్తమ బోధన అందించడానికి క్వాలిఫైడ్ టీచర్స్ కూడా ఉన్నట్లు వివరించారు. హెచ్‌ఎం జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, రామ్ ప్రదీప్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులకు వ్యాపార సామాగ్రి పంపిణీ

విజయవాడ : నవజీవన్ బాల భవన్ విజయవాడ ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాసకేంద్రంలో హెచ్ఐవి/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు సూక్ష్మ, మధ్యతరహా వ్యాపారాలు నిర్వహించడానికి అవసరమైన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వశక్తితో ఎదగాలని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ సామాజిక ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. నేటికాలంలో మహిళలు వ్యాపార ప్రపంచంలోకి వేగంగా ప్రవేశిస్తున్నారని, తక్కువ ఖర్చుతో వ్యాపారం ప్రారంభించి ప్రతి నెలా మంచి లాభాలను సంపాదించుకుంటున్నారని అన్నారు. నవజీవన్ బాల భవన్ డైరెక్టర్ ఫాదర్ మిల్కియెర్, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా తాము వారికి తోడుగా ఉన్నామన్నారు.



హెచ్ఐవి బాధితులకు వ్యాపార సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్‌కె నజ్మా, విజయరాణి, వెంకటేశ్వరావు, వాలంటీర్స్ హైమావతి, దుర్గా, రాణి, హెచ్ఐవి/ఎయిడ్స్ బాధిత సభ్యులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : పహాల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడి మానవత్వానికి మాయని మచ్చ లాంటిందని, దీనిని అందరూ సంఘటితంగా ఎదుర్కోవాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ -316 డి 2025-26 జిల్లా గవర్నర్ (ఎలెక్ట్) వీవీపీఎస్ ఆంజనేయులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లి హరిత ఆధ్వర్యంలో పహల్గావ్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది పర్యాటకులకు నివాళులు అర్పిస్తూ మంగళవారం సాయంత్రం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో కొవ్వొత్తు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ (ఎలెక్ట్) ఆంజనేయులు మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ యావత్తు దేశం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. యోగా గురువు అంకాల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస



ప్రసాద్, క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కోటా శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు కాకాని శ్రీనివాస్, ముస్తాఫా, అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు. మృతులకు నివాళు లర్పించారు.

ఫాతిమా మాత దేవాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొఘల్ రాజ్ పురంలోని ఫాతిమా మాత దేవాలయ పదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తురాజుపురం విచారణ గురువులు మొలుగుమాటి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి విజయవాడ మేత్రాసన పీఠాధిపతి తెలగతోటి జోసఫ్ రాజారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వాగత నృత్యాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం దివ్యబలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ఫాతిమా మాత దేవాలయ పదవ వార్షికోత్సవం సందర్భంగా విశ్వాసులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధనలు అనుసరించాలని, మీ వలె పొరుగువారికి ప్రేమించాలన్న క్రీస్తు అడుగుజాడల్లో భక్తులు నడవాలని సూచించారు. అనంతరం విచారణ గురువులు ఫాదర్ మొలుగుమాటి ప్రకాష్ మాట్లాడుతూ 1970లో పెజ్జోని ఫాదర్ వారి సహకారంతో చర్చ్ ప్రారంభం అయ్యిందని అప్పటి నుండి



దినదినాభివద్ధి చెందుతూ.. 2015లో ఫాదర్ నూతలపాటి కిషోర్ ఆధ్వర్యంలో ఫాతిమా చర్చ్ రూపుదిద్దుకుందని తెలిపారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మందపాటి లూయిస్ రాజు, ఫాదర్ పేరం దేవదత్తు, ఫాతిమా చర్చ్ సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, సంఘస్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం లోని ఎంపీడీఓ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ, వాసవ్య మహిళ మండలి సంయుక్తంగా నందిగామ నియోజకవర్గం లో ఉన్న చర్చి పాస్టర్లు, పురోహితులు, మైనారిటీ ఖాజిస్, మహిళ సంరక్షణ కార్యదర్శులకు అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు. పిడి డి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఏప్రిల్ 30న అక్షయ తతీయ కాబట్టి ఆరోజున ఎక్కువగా పెళ్లిళ్ల జరుగుతాయని, బాల్య వివాహాలు జరగకుండా చర్చి పాస్టర్లు, పురోహితులు, మైనారిటీ ఖాజీలు చూడాలని పేర్కొన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలు చేసుకోవాలని పేర్కొన్నారు. కిశోరి బాలలకు మే నెల 2 నుండి జూన్ 10 వరకు ప్రత్యేకమైన క్యాలెండర్ ద్వారా బాల్య వివాహాలు, పోక్స్, ఋతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిషేదించటంలో అందరు బాధ్యత కలిగి ఉండాలని పేర్కొన్నారు. నందిగామ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏసీడీపీఓ కష్ణ కుమారి, చందర్లపాడు ఎంపీడీఓ నాంచారయ్య మాట్లాడారు. వాసవ్య మహిళ మండలి జిల్లా కోఆర్డినేటర్ హదయ రాజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల వెల్ఫేర్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్, దేవాదాయ శాఖ ఈఓ రవీంద్ర బాబు, గవర్నమెంట్ ఖాజీలు ఖలీల్ అహ్మద్ రజ్వి, పెద్ద మసీదు ముత్తవలి మహమ్మద్ ఖాజా మొహిద్దీన్, , జాన్ వెస్లీ, సూపెర్వైసర్లు కరుణ కుమారి, వెంకటరమణ, ఇషరత్, కరీమా, శ్రీదేవి, శ్రీలత, ప్రభావతి, తారభి, వెంకటేశ్వర్లు, మహిళ సంరక్షణ కార్యదర్శులు తదితరుల హాజరయ్యారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ పీడీ శ్రీ లక్ష్మీ

11 ఏళ్ల నవ్యాంధ్ర - రాజధాని నిర్మాణం, భవిష్యత్తుపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళా వేదికలో ఊరూరా జన విజ్ఞానం, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక తెలుగు కళావాహిని పోలవరపు సాంస్కృతిక సమితి శ్రీ కళాభారతి ఆది లీలా ఫౌండేషన్ రాగ సుధామయి క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో 11 ఏళ్ల నవ్యాంధ్ర - అమరావతి రాజధాని నిర్మాణం చరిత్ర -వర్తమానం - భవిష్యత్తు సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి చింతకాయల చిట్టిబాబు సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మే 2వ తారీఖున అమరావతి రాజధాని పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్నారని అన్నారు.

పిబి సిద్ధార్థ ఫిజిక్స్ అధ్యాపకులు విజయ కృష్ణకు డాక్టరేట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయ వాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యా పకులు శీతేపల్లి విజయ కృష్ణ ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయం నుండి డాక్టరేట్ పట్టా సాధిం చారు. వర్సిటీ కాలేజ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య వి.రవికుమార్ పర్య వేక్షణలో విజయ కృష్ణ



లిథియం, అల్యూమినియం, గ్యాలియం సిలికేట్ గ్యాస్ సిస్టమ్స్ నిర్మాణం, ప్రవర్తనలపై సిక్స్ బి గ్రూపు ఆక్సైడ్‌ల ప్రభావం అనే అంశంపై తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించి పిహెచ్.డి అందుకోవడం పట్ల కళాశాల యాజమాన్యం, సిద్ధార్థ అకాడమీతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల డాక్టర్ విజయకృష్ణకు అభినందనలు తెలిపారు.



నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను అభినందిస్తున్న మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వెంకటరమణ

బిబిఎ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు అభినందన

ప్రజాశక్తి - విజయవాడ : బెజవాడ బార్ అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకే భాష, కనిశెట్టి వెంకట రంగారావు ఆధ్వర్యంలో గవర్నింగ్ బాడీ సభ్యులు మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణను మంగళవారం మర్యాదగా పూర్వకంగా కలిశారు. విజయవాడ సివిల్ కోర్టు బిల్డింగ్ పనుల గురించి చర్చించారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల్ని జస్టిస్ వెంకటరమణ అభినందించారు.

నైటింగేల్ సేవలు భావితరాలకు స్ఫూర్తి : కొల్లు



నైటింగేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: వైద్యం అంటే సేవ. అలాంటి సేవ కోసం జీవితాన్ని అంకితమిచ్చిన ఫ్లారెన్స్ నైటింగేల్ విగ్రహాన్ని మచిలీపట్నం మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి మచిలీపట్నం మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫ్లారెన్స్ నైటేంగిల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫ్లారెన్స్ విగ్రహాన్ని మెడికల్ కాలేజీ సమీపంలో ఏర్పాటు చేయడం ద్వారా భావి నర్సింగ్ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే అవకాశం కలుగుతుందన్నారు. గత పాలకులు మెడికల్ కాలేని నిర్లక్ష్యం చేయడం వలనే ఇప్పటికీ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నా. మెడికల్ కాలేజీ ఏర్పడితే ఈ ప్రాంతం బాగుపడుతుందని గతంలో భావించి పోరాడాం ,కానీగత ఐదేళ్లు నిర్లక్ష్యం చేశారు. భవిష్యత్తులో మచిలీపట్నాన్ని విద్య, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలిపి వైద్య రంగానికి కేంద్రంగా మార్చి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. అనంతరంఆసుపత్రి ఇంజనీరింగ్ విభాగపు ఉద్యోగి తలపురెడ్డి శ్రీనివాసరెడ్డి తన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా రోగులకు బల్లలు, స్టేచర్ ట్రాలీలు, మెడిసిన్ ట్రాలీలు మంత్రి చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఆసుపత్రి శానిటరీ వర్కర్ రవితేజ దాతగా మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా బల్లలు ఆసుపత్రికి అందజేశారు. నైటింగేల్ విగ్రహం, రోగులకు బల్లలు ట్రాలీలు అందజేసిన దాత శ్రీనివాసులు రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, నర్సింగ్ సూపరింటెండెంట్ డా. ఆశా సజన, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, కార్పోరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మండలి

ఎంపిపి స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోడూరు: తీర గ్రామాల విద్యార్థులు ప్రతిభతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం రాత్రి కోడూరు మండలం పాలకాయతిప్ప గ్రామంలో ఎంపీపీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు బాల్య వివాహ దుష్పరిణామాలు, నాన్న ప్రేమ, అమ్మ ప్రేమ నత్య రూపకాలు, నాటికల ద్వారా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఒమేగా హెల్త్ కేర్, చెన్నై వారు బీఫార్మసీ నాలుగో సంవత్సరపు విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకాలను రెండు దశలలో నిర్వహించాగా మొత్తం 47 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి దశలో నిర్వహించిన రాత పరీక్షలో 35 మంది విద్యార్థులు అర్హత పొందగా రెండవ దశలో నిర్వహించిన టెక్నికల్ అండ్ పర్సనల్ ఇంటర్వ్యూలో ఎనిమిది మంది ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఉద్యోగం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు మంగళవారం పేర్కొన్నారు. ఈ 8 మంది విద్యార్థులు ట్రైనీ మెడికల్ కోడరుగా బెంగళూరులో చేరనున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి రవిష,



డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిదాత్రి, కే పరిమళ, డాక్టర్ వి రజని తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రతినిధి ఎస్కే నాగుల్ మీరావలికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



రోడ్డు నిర్మించరూ...

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారిపైకి వ్యవసాయ క్షేత్రాల నుంచి వచ్చే వాహనాలు ఎక్కేందుకు వీలుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. జయపురం- కొత్తపాలెం గ్రామాల మధ్య వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు మూడు చోట్ల మట్టి డొంకలు ఉన్నాయి. మట్టి డొంకల కన్నా ప్రధాన రహదారి మేరకగా ఉండటంతో వాహనాలు రోడ్డు పైకి ఎక్కే ప్రదేశంలో రహదారి పాడవుతుంది. కావున రోడ్డు భద్రత, వాహనదారుల ఇబ్బందులను, కాంట్రాక్టర్ దృష్టిలో ఉంచుకొని మట్టి డొంకల వద్ద వాహనాలు ఎక్కేందుకు వీలుగా రోడ్డు ఎర్జి సాగుడుగా నిర్మించాలని వాహన దారులు కోరుతున్నారు.

సమ్మెలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆరేళ్ల కిందట ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా విధుల్లోకి తీసుకుని నేటికీ ఉద్యోగ భద్రత లేని విపత్కర పరిస్థితుల్లో సమ్మెబాట పట్టామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ జేఏసీ నాయకులు పి ఝాన్సీ పేర్కొన్నారు మంగళవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ అధికారుల అధ్వర్యంలో చేపట్టిన నిరవరధిక సమ్మెలో 357 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన తర్వాత రెగ్యులర్ చేయాల్సి ఉండగా, అలా చేయకపోగా తమకిస్తున్న అలవెన్సును కూడా ప్రభుత్వం కోత పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు 25 వేల రూపాయలు వేతనంతో పాటు నిర్వహణ, పని ప్రగతి ఆధారిత ప్రోత్సాహం కింద 15 వేల రూపాయలు ఇచ్చేవాళ్ళని, ప్రస్తుతం ఆ నిధులను కూడా వివిధ కారణాలతో కొంతమందికి 7,500 కొంతమందికి రూ.10 వేలు చెల్లిస్తున్నారు తప్ప పూర్తిగా 15 వేలు తీసుకున్న దాఖలాలు లేవని వాపోయారు. చాలా చోట్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు సొంత భవనాలు లేవని అద్దెకి తీసుకుని నడుపుతున్న భవనాలలో అద్దె, కరెంటు బకాయిలు కూడా తమ జీతాలలోనే చెల్లించుకుంటున్నామని, నిర్వహణ నిధులను కూడా విడుదల చేయడం మానేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఆరు సంవత్సరాలు పూర్తి చేసిన సిహెచ్ఓలను రెగ్యులైజ్ చేయాలని, ఎన్హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని, ఇపిఎఫ్



పునరుద్ధించాలని, పని ఆధారిత ప్రోత్సాహాలను క్రమబద్ధీకరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెనువెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పి నాగబాబు, పి మాధవి, ఎస్ ప్రియా తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు

చేపల చెరువుకు అనుమతివ్వొద్దని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరులో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న 50 ఎకరాలు వడ్డు చెరువు పొలాన్ని చేపల చేరువుగా అనుమతి ఇవ్వరాదని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల గౌరవాద్యక్షులు మామిడి బాబూరావు మాట్లాడుతూ 50 సంతకలతో 20 మంది వెళ్లి గ్రామసభలో అభ్యంతరాలు నమోదు చేసి గ్రామ కార్యదర్శి అందజేశారు. అలాగే తహశీల్దార్‌కు వాట్సప్ ద్వారా పిటిషన్ పంపించారు. ఇప్పుడు 50 ఎకరాలు అని చెప్పి ఆ తరువాత రెండు వేల ఎకరాలు తవ్వే కుట్ర ఇందులో ఉందని ఎట్టి పరిస్థితుల్లో గ్రామస్తులు వీరి ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాట్ల దానియేలు, దావులూరి ప్రసాద్ కొలంటి రవి, ఉప్పులేటి సునీల్, చిలుముల రాము, రేమల్లి ధనకోటేశ్వరరావు, మామిడి వెంకటేశ్వరరావు, కొడాలి చిట్టిబాబు, కాటూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలు వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 26 సిమెంట్ బల్లల వితరణ సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మానవతా ఛైర్మన్ మోటమర్రి



బాబా ప్రసాద్, ఉపాధ్యక్షులు అయ్యప్ప స్వామి, కార్యదర్శి హసీంబేగ్, డైరక్టర్ బచ్చుల బోసుబాబు, మానవతా జిల్లా జాయింట్ సెక్రటరీ ముదిగొండ శాస్త్రి, సూపరింటెండెంట్ ఆశాలత పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం


ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానం పథకమునకు గుడివాడకు చెందిన తోట దుర్గాప్రసాద్ విరాళం అందజేశారు. రూ.10,116 ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదన్‌రావుకు అందజశారు. దేవస్థానం అధికారులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉపాధి కార్మికుల పని దినాలు పెంచాలి

ప్రజాశక్తి-మొవ్వ: అవురుపూడి గ్రామంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు ఉపాధి హామీ కార్మికులను పని ప్రదేశంలో కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినాలు రావడం లేదని, మౌలిక సదుపాయాలు కల్పించడంలేదని, పంటబోదెలు తప్ప మిగతా పనులు గుర్తించి చేయించడం లేదని కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, 200 రోజులకు పని దినాలు పెంచాలని,



ఏప్రిల్ నుండి జూన్ వరకు పనిచేసిన కార్మికులకు సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరించి ఇవ్వాలని, మేట్లకు పారితోషికాలు, సైకిల్, టేపు ఇవ్వాలని, ఎఫ్ఎలపై రాజకీయ వేధింపులు ఆపాలని తదితర సమస్యలపై మే 5న జరిగే నిరసనలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధి మేట్లు సిహెచ్ కోటేశ్వరరావు, శిఖా చౌదరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని, కార్మిక హక్కుల కోసం మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని బూదవాడ, ధర్మవరపు తండా గ్రామంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ముఠా, రవాణా తదితర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. అనంతరం మే 20న జరిగే కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, మండల నాయకులు రాంప్రసాద్, కష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గోపినాయక్, వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌కు సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా నామాల వెంకట సత్యప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు ఆయనకు పూల బొకేలు, శాలువాతో సత్కరించారు. సత్యప్రసాద్ 2017లో నందిగామ బ్రాంచ్ (ఎస్ఒ)లో మొదట బిఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం హైదరాబాదులో వివిధ బ్రాంచ్‌లలో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేశారు. అనంతరం మే 30, 2024 న జగ్గయ్యపేట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తూ ఇక్కడే సీనియర్ బ్రాంచి మేనేజర్‌గా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఈసీ మెంబర్ పిసి వెంగళరావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జి మురళీకష్ణ, బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సంజీవరావు, బ్రాంచ్ గౌరవ సలహాదారులు ఎస్ పుల్లారెడ్డి, ఏజెంట్లు ఎం నరసింహారావు, పి పూర్ణచంద్రరావు, యు రామారావు, జె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పేట పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు పట్టణంలోని కనీస మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా కల్పించడం లేదని శానిటేషన్, మంచి నీరు సరఫరా, విద్యుత్, వీధి దీపాలు సమస్యలు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వట్టి మనోహర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై రిలే దీక్షలు

ప్రజాశక్తి - తిరువూరు : ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిరువూరు ఎపిఎస్ ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు) చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. నాలుగేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ జిఆర్. నాద్ డ్రైవర్లు జి.రంగారావు, వైనగేష్, కె ఎస్ ఎస్ రావు, పిఎన్ రాజు, వై.జిపి బాబు, డిఎస్ఎస్. రావు, వైఎం.రావు తదితరులు పాల్గొన్నారు.



కమ్యునిటీ హెల్త్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : జాతీయ ఆరోగ్య మిషన్ కింద విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మోకాళ్లపై నిల్చుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా పని చేస్తున్న వారిని రెగ్యులర్ చెయ్యాలని, 23శాతం వేతన సవరణ జరగాలని, ఇపిఎఫ్ పునరుద్ధరించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ కల్పించాలని, 8 నెలలుగా వున్న పెండింగ్ బకాయిలు చెల్లించాలని, వేతనంతో పాటు ప్రతి నెల పని ఆధారిత ప్రోత్సాహకాలు



అందేలా చూడాలని కోరుతూ నినాదాల చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు తమ నిరసన వ్యక్తం చేశారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 2024-25 విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నగదు ప్రోత్సాహం అందజేసి అభినందించారు. కొండపల్లిలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పది చదివిన దేవరకొండ జ్యోత్స్న 581 మార్కులు సాధించి ఇబ్రహీంపట్నం మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఇబ్రహీంపట్నంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు మంగళవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్ణప్రసాదు విద్యార్థినిని అభినందిస్తూ పదో తరగతిలోనే కాకుండా ఇంటర్మీడియట్లో కూడా మంచి మార్కులు సాధించాలని అన్నారు. అత్యధికంగా మార్కులు సాధించిన జ్యోత్స్నకు రూ.15 వేలను అందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ, తదితరులు

అభినందించిన వారిలో విజయవాడ ఎంపీ శివనాథ్ (చిన్ని), అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆదేశానుసారం ఈ నెల 28 నుండి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించబడ్డాయి రెండవ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు విద్యార్థులుచే నీతి కథలు, పుస్తకములు చదివించి కథలు చెప్పించి ఆ కథలో ఉన్న నీతిని అడిగి పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తదుపరి ఆంగ్ల ఉపాధ్యాయులు వినోద్ బాబు చే హ్యాండ్ రైటింగ్ క్యాపిటల్ లెటర్స్ నుంచి నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారిని శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది జె శ్యామల, ఏ రమేష్, రాము పాల్గొన్నారు.

విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాలయం విజయవాడలో గ్రంథాలయాధికారి కంచల నాగరాజు పర్యేక్షణలో విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు. స్వాతి పూర్ణిమ చిత్రలేఖనం నేర్పించారు. పివి వి.ఫణిబాబు కథలు చెప్పడం, పిల్లలచే కథల పుస్తకాలు చదివించడం చేశారు. విద్యార్థులు ఈ తరగతుల్లో ఉత్సాహంగా పాల్గొనారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కంచల నాగరాజు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. గ్రంథాలయం అధికారి అల్లూరి రామచంద్రుడు ఆధ్వర్యంలో



విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో...



కంచికచర్ల గ్రందథాలయంలో డ్రాయింగ్ చేస్తున్న విద్యార్థులు

డ్రాయింగ్ టీచర్ నీలం సర్వేశ్వరరావు, క్రాఫ్ట్ టీచర్ కనకాంబరాలు విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై బోధన, శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత జిల్లా విభాగ అధ్యక్షుడికి అభినందన

ప్రజాశక్తి - వత్సవాయి, కంచికచర్ల : 'వైసిపి జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు తంగేలమూడి రామారావుకు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు రామారావు తన్నీరు నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంరద్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

బిజెఆర్ నగర్‌లో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి విస్సన్నపేట : విసన్నపేట పట్టణంలోని బిజెఆర్ నగర్‌లో మంగళవారం తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు పర్యటించారు. బిజెఆర్ నగర్‌లోని పలు రోడ్లు డ్రెయిన్లు పరిశీలించి, శానిటరీ అధికారులతో మాట్లాడి శానిటరీ వర్కర్లతో పలు డ్రైనేజ్ పూడికలు శుభ్రం చేయించారు. వారితో కలిసి పార పట్టుకొని డ్రైనేజ్ పూడిక తీశారు. నీటి సమస్యలు, రోడ్ల సమస్యలు ఇంకా పూడిక తియ్యాల్సిన డ్రైనేజ్‌ల గురించి ఆ శాఖలకు సంబంధిన అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎ వెంట మండలాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిషేధించిన మందుల విక్రయంతో ముప్పు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వం నిషేధించిన మందులు (డ్రగ్స్) విక్రయిస్తే ప్రజల ప్రాణాలు ముప్పు వాటిల్లుతుందని ఎస్ఐ కెవిజివి సత్యనారాయణ పేర్కొన్నారు. తిరువూరు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మెడికల్ కెమిస్ట్, అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ఐ మందులు విక్రయాలపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఆర్ఎంపిలు రాసే చిటిలపై డ్రగ్స్ విక్రయించడానికి వీల్లేదని అలా చేస్తే చట్ట విరుద్ధమన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. 1940 డ్రగ్స్ చట్టప్రకారం నిషేధిత డ్రగ్స్ అమ్మటం నిషేధమన్నారు. నార్కోటిక్స్, హెచ్- 1డ్రగ్స్ విక్రయాలపై రికార్డు ప్రకారం నమోదు చేయాలన్నారు.

గోశాలకు వరిగడ్డి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం గోశాలకు అన్నిగండ్లపాడు గ్రామానికి చెందిన రైతు గింజుపల్లి శ్రీనివాసరావు ట్రక్కు వరిగడ్డి కట్టలను విరాళంగా అందజేశారు. దాతకు వస్త్రం, ప్రసాదంతో ఆలయ అధికారులు అందించారు.

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - వత్సవాయి : ట్రాక్టర్లో బ్యాటరీలు చోరీకి గురయ్యాయని బాధితులు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పోసాని గురునాథం వ్యవసాయ పనులు అనంతరం రాత్రి సమయంలో ట్రాక్టర్‌ను కొనకంచి వే బ్రిడ్జి వద్ద నిలిపాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా తన ట్రాక్టర్‌తో పాటు పక్కన పగడాల దండి ట్రాక్టర్‌లోని బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించారు. దీంతో పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్లో ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విఎస్‌పి టౌన్షిప్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న హోంగార్డు ఇనుపకొండా రవిచంద్ర భార్య మేరీలత (35) పాలేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ జి.రాజు తెలిపారు. రవిచంద్ర పెద్ద కుమారుడు చదువు విషయమే భార్య, భర్తలు ఆదివారం గొడవపడ్డారని, భార్యను మందలించడంతో మనస్థాపం చెందిన ఆమె రవిచంద్ర ఆదివారం రాత్రి డ్యూటీకి వెళ్ళిన సమయంలో కుమారులు ఇద్దరు ఇంట్లో నిద్రపోతుండగా పాలేట్లోకి దూకినట్లు తెలిపారు. సోమవారం ఆమె భౌతికకాయాన్ని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

తల్లి మందలించిందని బాలుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని కోదాడ రోడ్డుకు చెందిన 14 సంవత్సరాల బాలుడు తల్లి చదువు విషయంలో మందలించడంతో మనస్థాపం చెంది బాత్రూంలో శుభ్రం చేసేందుకు వినియోగించే యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ జి.రాజు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, బాలుడి (14)ని చికిత్స నిమిత్తం విజయవాడ నుంచి గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని, తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.రాజు వివరించారు.

నెట్టెంకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణా డిసిసిబి చైర్మన్‌గా నియమితులైన జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాంకు ఎంఎల్ఎ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రఘురామ్ నివాసానికి వెళ్లి మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, రంగాపురం రాఘవేంద్ర, శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు, నూకల కుమార్ రాజా, వెళ్లి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు



గన్నవరంలో...

ప్రజాశక్తి-గన్నవరం: పురుషోత్తపట్నం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం విద్యార్థులు అత్యంత ఆసక్తితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ అధికారి దొండపాటి బాబురావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చెస్ క్యారమ్స్‌తో పాటు ఆటలు,పాటల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల ఏ విధంగా ఆసక్తి కలిగి ఉండాలన్నారు. గ్రంథాలయానికి హాజరవ్వడం వలన జరిగే ఉపయోగాలను ఆయన వివరించారు. **కంకిపాడు :** కంకిపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం 32 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు సిహెచ్ రామకృష్ణ తెలియజేశారు. కథలు చదివించడం, పుస్తక పఠనం కార్యక్రమాలను రైల్వే సూపరింటెండెంట్ కె.రాంబాబు పర్యవేక్షించారు. అలాగే విద్యార్థులతో చెస్, క్యారమ్స్ ఇతర ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.అప్పారావు, ఎం మౌనిక పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భాగంగా మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చెప్పడం కథలు చదవడం పుస్తక పఠనం తెలుగు పద్యాలు పాటలు మొదలగునవి నేర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు కరుణశ్రీ ఏ సౌజన్య సిహెచ్ ఆకాంక్ష పాల్గొని విద్యార్థులకు మ్యాక్స్‌లో మెలుకవలు నేర్పించారు. **పామర్రు:** వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా మంగళవారం మండల పరిధి జమీ గొల్వేపల్లిలోని గ్రంథాలయ కార్యాలయంలో ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులకు వేమన సుమతి శతక పద్యాలు, పంచతంత్ర నీతి కథలు మరియు తెలుగు-హిందీ పద ఉచ్చరణ-పదప్రయోగంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శతక పద్యాలు, పంచతంత్ర నీతి కథలు ద్వారా మానవతా విలువలు, సామాజిక స్పృహ, వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని విద్యార్థులు శతక పద్యాల పై మక్కువ పెంచుకొని కంఠస్థం చేయాలన్నారు. కార్యక్రమంలో వి. నాగ సురేష్, పి.పద్మావతి పాల్గొన్నారు.


కంకిపాడులో...



పామర్రులో...



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ పద్మవాణి

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు మండలం అడ్డాడలోని శ్రీ అరవింద విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పామర్రు మండలం ఎంఈఓ పద్మవాణి తన చేతుల మీదుగా మంగళవారం బహుమతులను అందించారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండవ బహుమతిగా రూ.3 వేలు, మూడవ బహుమతిగా రూ.2 వేలు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి నాగార్జున, అకాడమిక్ అడ్వైజర్ పి.ఎస్ ఎన్ మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమణమూర్తి పాల్గొన్నారు.

పులిగడ్డ సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌కు సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు సచివాలయం సిబ్బంది ఘనంగా సత్కరించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.అనిత ఆధ్వర్యంలో విజయ్‌కుమార్‌ను శాలువ పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మండల వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళం శివారు వీరమాచినేనివారిపాలెంకు చెందిన పత్రిక విలేకరి కుంపటి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఘంటసాల మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు మంగళవారం మందుల ఖర్చుల నిమిత్తం రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండవీటి నాని తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో రోడ్లకు ఇరువైపులా పలు ప్రాంతాల్లో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ పరిశుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం అవనిగడ్డ గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెత్త వేస్తున్న ప్రదేశాల్లో చెత్తను తొలగించి మట్టితో చదును చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని గ్రామ ప్రజలందరూ తమకు తమ సిబ్బందికి సహకరించాలని సర్పంచ్ ఉమా కోరారు.

రీసర్వే సజావుగా చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: రెవిన్యూ డివిజన్ పరిధిలో భూ రీసర్వే నిక్కచ్చిగా చేయాలని ఉయ్యూరు ఆర్డీఓ హే లాషారోన్ అన్నారు. రెవిన్యూ డివిజన్ పరిధిలో సర్వేయర్లు, వీఆర్వోలకు భూ రీసర్వే ఫేజ్-2 పై మంగళవారం నిర్వహించిన వర్క్షాప్ లో ఆమె పలు సూచనలు చేశారు. డివిజన్ పరిధిలో 6 మండలాల పరిధిలో రీసర్వే ఫేజ్-2కు ఎంపికైన 9 గ్రామాల్లో రైతు లు, భూ యజమానులకు ముందుకు రీసర్వే నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో సర్వే చేయాలన్నారు. రైతుల సందేహాలు నివృత్తి చేసి రీసర్వే పక్కాగా చేపట్టాలన్నారు. గతం లో సర్వే జరిగినప్పుడు దొర్లిన తప్పులు పునరావతం కాకుండా ఖచ్చితంగా ఉండేలా చేపట్టాలన్నారు. ఉయ్యూరు తహసీ ల్దార్ సురేశ్ కుమార్ పాల్గొన్నారు.



బండి రామకృష్ణకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

జిల్లా సహకార మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా బండి రామకష్ణ నియమించబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు .ఢిల్లీ నుండి బయలుదేరి మంగళవారం ఉదయం గన్నవరం ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న బండి రామకష్ణ కు మచిలీపట్నం జనసేన పార్టీ శ్రేణులు రామకష్ణ అభిమానులు వీర మహిళలు కూటమి నాయకులు మచిలీపట్నం నుండి కార్ల పై ర్యాలీగా గన్నవరం చేరుకుని తమ నాయకునికి ఘన స్వాగతం పలుకుతూ గజమాలలతో సత్కరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మంగళగిరి సి కన్వెన్షన్ లో జరిగిన పేహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు నివాళి అర్పించే కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి రామకష్ణ పాల్గొన్నారు. జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు నేతృత్వంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గన్నవరం: ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1-2019 వెంటనే విడుదల చేయాలని ఎన్ఎంయుఏ జిల్లా అధ్యక్షులు బి. నాగిరెడ్డి కోరారు. స్టా నిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సమస్యల పరిష్కారం కోసం కార్మికులు మంగళవారం దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలన్నారు. మెడికల్ లీవ్లో ఉన్న ఉద్యోగులకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం, సంస్థ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. 114జీవో ప్రకారం నైట్ అవుట్ అలవెన్సును రూ.150 నుంచి రూ.400 వరకు పెంచి ఇవ్వాలన్నారు. తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయి ంచాలన్నారు. పారదర్శకమైన బదిలీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రావు, నారాయణ, రెడ్డి, నాని, ప్రభాకర్, రవి, బాజ్జీ, ఉషారాణి పాల్గొన్నారు.


గన్నవరంలో దీక్షలో పాల్గొన్న ఆర్‌టిసి ఉద్యోగులు


గుడివాడలో దీక్షలను విరమింపజేస్తున్న రావి

గుడివాడలో దీక్ష విరమణ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి ముగిశాయి. 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు నిమ్మరసమిచ్చి దీక్షలను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిపో సెక్రటరీ మూర్తి, గ్యారేజ్ సెక్రెటరీ సురేష్, అధ్యక్షుడు వాసు, యూనియన్ నాయకులు రవి, ఎం.ఎస్ రాజు, శంకర్, కిరణ్ కుమార్, కె.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎంపిపి ఆగ్రహం



మాట్లాడుతున్న పామర్రు ఎంపిపి దాసరి అశోక్ కుమార్

ప్రజాశక్తి-పామర్రు: తన ఆధ్వర్యంలో జరగవలసిన సమావేశాన్ని ఎంపీపీగా తానే బహిష్కరించిన సంఘటన పామర్రు మండలంలో చోటుచేసుకుంది. పామర్రు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ ఇతర ఎంపీటీసీ సభ్యులతో కలిసి బహిష్కరించారు. మండల కేంద్రమైన పామర్రు లో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ మండల ప్రథమ పౌరుడు అయిన తాను తన మండల పరిషత్ కార్యాలయంలోనే అవమానానికి గురవుతున్నానన్నారు. అధికారులు ఏ విషయంలోనూ ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. ప్రతి విషయంలోనూ అవమానిస్తూ కించిపరుస్తూ తనను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తనతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ మరియు ఎంపీటీసీ లకు ఎలాంటి గౌరవం దక్కటం లేదని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 40 పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేయడానికి చేసిన భూమి పూజ కార్యక్రమానికి తనకు ఆహ్వానం లేదన్నారు. అదేవిధంగా స్థానిక మార్కెటింగ్ యార్డ్లో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో అలాగే గపారు సెంటర్లోని సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ఎలాంటి సమాచారం లేదన్నారు. కొన్నిచోట్ల నామకార్థంగా శిలాఫలకాలపై తన పేరు ఉన్నప్పటికీ మరికొన్నిచోట్ల స్థానిక ఎంపీటీసీల పేర్లు ప్రారంభోత్సవ ఫలకాలపై లేకుండా పోయింది అన్నారు. ఎంపీపీగా తాను ఆదేశించిన తన ఆదేశాలను పట్టించుకోవడం లేదన్నారు. తనను పామూరు మండల ప్రజలు రెండుసార్లు మండల పరిషత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారని ప్రజాప్రతినిధిగా కనీస గౌరవం దక్కకపోవడంపై తాను తమ నిరసనను తెలియజేస్తూ మండల పరిషత్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ఆయన ప్రకటించి సమావేశం నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు పలు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.